జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 27, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com

# డీఎస్పీగా ఓంకార్ యాదవ్ ఎంపిక



ధారూర్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి) మండలంలోని నాగసముందర్ గ్రామా నికి చెందిన మామిళ్ళ ఓంకార్ గ్రూప్-1లో సత్తాచాటి డీఎస్పీగాఎంపికయ్యారు. ఆయన తల్లిదండ్రులు శంకరప్ప,యశోద, (స్కూల్ అస్టెంట్ మ్యాథమేటిక్స్ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నా రు. న్యూఢిల్లీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సియస్సి పూర్తి చేసుకున్నారు. న్యూఢిల్లీలో ఒక సంవత్సరం పాటు ఉద్యోగం చేశారు. అనంతరం ఉద్యోగం వదిలేసి ఐఏఎస్ కోసం రెండు సంవ త్సరాలు ఎంతో కష్టపడి పోటీ పరీక్షలకు హాజరైన తొలి ప్రయత్నంలోనే డీఎస్పీగా

7లో..



## వృద్ధుతంగా ప్రవహిస్తున్న
# జీవన్గి కాగ్న నది

బషీరాబాద్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఉదృతంగా ప్రవహిస్తున్న జీవన్గి కాగ్న నది వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం బసవన్న పైన ఈ వర్షాకాలంలో ఈ విధంగా ప్రవహించడం రెండవసారిగా భారీగా కురిసిన వర్షం వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. నవాంధ్గి కాగ్ననది ఉధృతంగా ప్రవహిస్తున్నది ఒడ్డున ఉన్న శివలింగాన్ని వరద నీరు తాకడం జరిగింది,

వివరాలు 7లో..



## చదువుతోటే అన్ని రంగాలలో
# రాణించవచ్చు

### - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి )ప్రతినిధి మండల కేంద్రంలో ని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా కేశంపేట రజక సంఘం ఆధ్వర్యంలో ఓరుగల్లు పోరు బిడ్డ వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కు ముఖ్యఅతిథిగా షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరై ముందుగా నేను కూడలిలో నీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ పోరు వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా కేశంపేటలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించినందుకు ఆయన రజక సంఘానికి మరియు ఆయా కుల సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మ అని కొని ఆడారు పేద ప్రజల వెట్టి చాకిరి పోవాలంటే తమ పిల్లలను చదివించి విద్యావంతులను చేయాలని అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుంది అన్ని రంగాలలో రాణించవచ్చని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి కేశంపేట మాజీ సర్పంచ్ యానం శ్రీధర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరు జగదీశ్వరప్ప కాంగ్రెస్ మండల పార్ట అధ్యక్షులు వీరేశం లంకాల సురేష్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాపిరెడ్డి కూడా నర్సింలు

వివరాలు2లో..

## అమ్మవారి ఆశీస్సులతో
## ప్రజలంతా సుఖశాంతులతో
# ఆనందంగా ఉండాలి

- లోకశాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



3లో

## పోరాట స్ఫూర్తికి ప్రతీక
# వీరనారి ఐలమ్మ

- షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

3 లో..



# దివ్యాంగుల సంక్షేమానికి స్వచ్ఛంద సంఘాలు కృషి చేయాలి....

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి )**దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సమాన అవకాశాలను వినియోగించుకుంటు ముందుకు సాగాలని ఎన్ ఐ ఈ పి ఐ డి డైరెక్టర్ రాం కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆడిటోరియంలో జరిగిన వికలాంగుల హక్కులవేదిక 20సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎబిలిటీ టెస్ట్ 2025 కార్యక్రమాన్ని జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాల సహాయ సహకారాలతో ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత స్థాయికి చేరారని,వారిని ఆదర్శంగా తీసుకొని,ప్రతి ఒక్క దివ్యాంగనులు సమాజానికి ఆదర్శవంతంగా నిలవాలని కోరారు .తమ హక్కుల కోసం,ఆత్మగౌరవం కోసం సంఘాలు ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలింకో ద్వారా పలువురు వికలాంగులకు సహాయ పరికరాలను పంపిణీ చేశారు. మందుగా కూకట్పల్లికి చెందిన రాందేవ్ ఆసుపత్రి మెడికల్ క్యాంపు నిర్వహించి పలువురు దివ్యాంగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



అల్లింకో సంజయ్, శర్మ,శివకుమార్ అగర్వాల్,జంగిల్ శ్రీనివాస్,పది శీను,నరేష్, హెచ్ ఓ డి శ్రీనివాసులు,శ్రావణ్ కుమార్ రెడ్డి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోటే అన్ని రంగాలలో రాణించవచ్చు

## - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి )ప్రతినిధి** మండల కేంద్రంలో ని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా కేశంపేట రజక సంఘం ఆధ్వర్యంలో ఓరుగల్లు పోరు బిడ్డ వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టకు ముఖ్యఅతిథిగా షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరై ముందుగా నేను కూడలిలో నీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ పోరు వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా కేశంపేటలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించినందుకు ఆయన రజక సంఘానికి మరియు ఆయా కుల సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మ అని కొని ఆడారు పేద ప్రజల వెట్టి చాకిరి పోవాలంటే తమ పిల్లలను చదివించి విద్యావంతులను చేయాలని అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుంది అన్ని రంగాలలో రాణించవచ్చని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి కేశంపేట మాజీ సర్పంచ్ యానం శ్రీధర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరు జగదీశ్వరప్ప కాంగ్రెస్ మండల పార్ట అధ్యక్షులు వీరేశం లంకాల సురేష్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాపిరెడ్డి కూడా నర్సింలు ఎలగ మోని గిరి కరుణాకర్ రెడ్డి శ్రీకాంత్ కరుణాకర్ భాస్కర్ గౌడ్ ఆయా సంఘాల నాయకులు ఆయా గ్రామాల రజకులు ప్రజలు పాల్గొన్నారు

# మొట్టమొదటిసారిగా బాలానగర్ పోలీస్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

## మహిళా సిబ్బంది బతుకమ్మను పెంచడం అభినందనీయం
## మహిళలు బతుకమ్మను ఆటను ఎంతగానో ఇష్టపడతారు
## బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి

**బాలానగర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ డివిజన్ పోలీసులు ఈసారి మరింత వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ ఐదవ రోజు అట్ల బతుకమ్మ వేడుకను గురువారం చింతల్‌లోని ఎంపీఆర్ ఫంక్షన్ హాల్‌లో సాంప్రదాయానికి ఆధునికతను జోడించి ఘనంగా జరుపుకున్నారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ సంబరాల్లో బాలానగర్, జీడిమెట్ల, సనత్ నగర్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ల మహిళా ఎస్.ఐ.లు, కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. 'చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుడి ముద్దుల గుమ్మా' అంటూ బాలానగర్ మహిళా పోలీసులు ఆడిపాడిన తీరు అందరినీ ఆకట్టుకుంది. బాలానగర్ పోలీస్ స్టేషన్ నుండి ఎస్ఐ సరితా రెడ్డి సారథ్యంలో మహిళా సిబ్బంది రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మను నెత్తిన పెట్టుకొని రావడంతో ఫంక్షన్ హాల్ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మల పోటీలో రంగురంగుల పూలతో అద్భుతంగా అట్ల బతుకమ్మను పేర్చిన బాలానగర్ మహిళా పోలీసులు ప్రథమ బహుమతి దక్కించుకున్నారు. ఏసీపీ నరేష్ రెడ్డి సిబ్బంది ఎస్ఐ సరితా రెడ్డి, మహిళా పీసీలు శ్వేత, అంజలి, మాధవి, శ్రీదేవి, చంద్రకళను అభినందించి, ఏసిపి చేతుల మీదుగా వారు నగదు



పురస్కారాన్ని అందుకున్నారు. అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సిబ్బందికి, మహిళలకు అట్ల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మన సంస్కృతికి అద్దం పడతాయని, ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ ఎంతో ప్రత్యేకం అన్నారు. నేటి సంబరాలు తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను సజీవంగా ఉంచుతున్నాయని, బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజల జీవితంలో ఒక భాగం అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ పరధి సీఐలు నర్సింహా రాజు, గడ్డం మల్లేష్, శ్రీనివాసులు, జగద్గిరిగుట్ట డి. ఐ. నరేందర్ రెడ్డి సహా పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు ఐలమ్మ

## - టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె చూపిన బాట నేటికీ అనుసరణీయమని టిపిసి ఉపాధ్యక్షుడ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జయంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి, మూసాపేటలో ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి రమేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో దుష్టశక్తులపై ఐలమ్మ పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యాదగిరి, సత్యనారాయణ, నరసింహ యాదవ్, రాజు, తూము సంతోష్, శివ చౌదరి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమ చరిత్రలో వీరనారి చాకలి ఐలమ్మ

## - త్యాగాలు నాటి పోరాటానికి స్ఫూర్తిదాయకం
## కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వీరనారి చాకలి ఐలమ్మ జన్మదినం సందర్భంగా ఫతేనగర్ దోబీ ఘాట్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ కార్పొరేటర్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమ చరిత్రలో అజరామరమైన వీరనారి అని, భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రైతాంగానికి స్ఫూర్తినిచ్చిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె త్యాగాలు, పోరాటం నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫతేనగర్ బాలానగర్ రజక సంఘం సభ్యులు, తమ కోరిక మేరకు దోబీ ఘాట్ ప్రాంగణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి గ్రానైట్ నిర్మాణాన్ని ఏర్పాటు చేసినందుకు కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ "వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ప్రజల అభ్యర్థనలు నెరవేర్చడం నా కర్తవ్యమని భావిస్తున్నాను. ఫతేనగర్ అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, జనరల్ సెక్రెటరీ అశోక్, బిక్షపతి ఏట్టయ్య, బాగయ్య, శివరామకృష్ణ, రాము, సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

# చెడుపై మంచిని సాధించిన జయమే విజయదశమి

## టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**దసరా ఉత్సవాలు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి నిర్వహించుకుంటామని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ పర్వత నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంకన్న ఆహ్వానం మేరకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ విగ్రహాన్ని శుక్రవారం రమేష్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రాఘవేందర్ ,సతీష్ గౌడ్, సుధాకర్, తూము సంతోష్, పల్లపు వేణు, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపానికి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను చేపట్టాలి

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కి వినతి పత్రం అందించిన కాలనీవాసులు




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ చుట్టూ నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ (ప్రహరి గోడ) నిర్మాణం వల్ల విగ్రహాల వెనుకవైపు రోడ్డులో ఉన్న వినాయక మండపానికి ఇబ్బంది లేకుండ నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీ ప్రజలు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కి శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ విషయాన్ని శేరిలింగంపల్లి శాసన సభ్యులు పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కాలనీ వాసుల విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎం.డి ముజీబ్, సౌందర్య, రాము, అభి, రమేష్, అంబెడ్కర్, మహేష్, మహేష్, శరత్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ పీరియన్స్ జోన్ ను ఆవిష్కరించిన సైబర్ పవర్ పిసి ఇండియా




**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** ఉత్తర అమెరికా యొక్క నెం. 1 గేమింగ్ పీసీ తయారీదారు సైబర్ పవర్ పిసి శుక్రవారం నగరంలోని విశాల్ పెరిఫెరల్స్ లో తన మొట్ట మొదటి ఎక్స్ పీరియన్స్ జోన్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రారంభోత్సవంలో సైబర్ పవర్ పిసి ఇండియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ విశాల్ పరేఖ్, విశాల్ పెరిఫెరల్స్ డైరెక్టర్ వికాస్ హిసారియా మాట్లాడుతూ గేమర్ లు, స్ట్రీమర్ లు, కంటెంట్ సృష్టికర్తలు, పీసీ ఔత్సాహికులు అధిక పనితీరు గల హార్డ్ వేర్ తో నిజమైన హ్యాండ్ ఆన్ టైమ్ ను పొందగల ఉచిత 'ఓపెన్-టు-ఆల్ హబ్'ను సృష్టించిందన్నారు. ఈ చొరవ సైబర్ పవర్ పిసి ఇండియా, విశాల్ పెరిఫెరల్స్ మధ్య దీర్ఘకాలిక అనుబంధానికి నాంది పలికిందన్నారు. భారతదేశం యొక్క పిసి గేమింగ్ పర్యావరణ వ్యవస్థను గ్రౌండ్ అప్ నుండి నిర్మించడానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను విస్తరిస్తుందని తెలిపారు. ఎక్స్ పీరియన్స్ జోన్ అధిక పనితీరు గల సైబర్ పవర్ పిసి గేమింగ్, సృష్టికర్త పిసిలతో అమర్చబడి ఉందన్నారు.

## దుర్గా నగర్ కాలనీలో శ్రీ దుర్గాదేవి నవరాత్రుల పూజలో పాల్గొన్న కొప్పుల



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ ప్రాంతంలోని దుర్గ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో శ్రీ దుర్గా దేవి నవరాత్రుల్లో సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారిని కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు మరియు అమ్మవారి కంకణధర దీక్ష మహిళలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గుప్త,రేణుక,విజయ లక్ష్మి, స్రవంతి,శిరీష,జ్యోతి,శివాని,బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో ఆనందంగా ఉండాలి

**- లోకశాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారు**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** దేవీశరన్నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా అల్లాపూర్ డివిజన్ లోని పర్వత్ నగర్, రామారావు నగర్, న్యూ రామారావు నగర్, గణేష్ నగర్ లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా యాదవ్, గిరిధర్, రాజశేఖర్ రెడ్డి శ్రీ నవ దుర్గ అసోసియేషన్ కమిటీల ఆహ్వానాల మేరకుటీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంపలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ప్రజల ఐక్యతను చాటి చెప్తుతుందన్నారు. లోకశాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆరోగ్యాంగా, ఐశ్వర్యంతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, మస్తాన్ రెడ్డి, రవి ముదిరాజ్, సతీష్ రెడ్డి, శర్మ, సత్యం, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్-3 భూ పోరాట కేంద్రంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ కార్యదర్శి అజ్మేరా హరి సింగ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలోభూ పోరాట అధ్యక్షులు ఆందోజు రవీంద్ర చారి, భూ పోరాట కార్యదర్శి ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఒక తెలంగాణ వీరమహిళ,స్వాతంత్ర్య సమరయోధురాలు. ఈమె నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహిళా మణి. చిట్యాల ఐలమ్మ 1919లో వరంగల్ జిల్లాలోని క్రిష్ణాపురం గ్రామంలో జన్మించారు. ఆమె ఒక దళిత కుటుంబానికి చెందినవారు. ఐలమ్మకు చిన్నతనం నుండి సామాజిక అన్యాయాల పట్ల నిరసన ఉండేది. ఐలమ్మ నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. ఆమె భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడారు. ఐలమ్మ ధైర్యసాహసాలు అనేకమంది రైతులు, కార్మికులు, మహిళలకు స్ఫూర్తినిచ్చాయి. ఐలమ్మ పోరాటం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ప్రేరణగా నిలిచింది. ఆమె ధైర్యం, పట్టుదల, నిబద్ధత తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయి. ఐలమ్మ గురించి అనేక పాటలు, కథలు, సినిమాలు వచ్చాయి.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న:- సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఆమనగంటి వెంకన్న, కాటి అరుణ, వట్టి నవనీత, నారాయణరెడ్డి, ఆవుల యాదగిరి, బాల్ రెడ్డి, ఏవైఎఫ్ నాయకుడు మధు, ఏఐఎస్ఎఫ్ నాయకుడు వినోద్ నాయక్, పాండు, సాకలి నరసింహ, వెంకట్, లాలప్ప, సావిత్రి, శ్రీధర్ రెడ్డి, నన్నే షాప్, నీలా తదితరులు పాల్గొన్నారు

# పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరనారి ఐలమ్మ

**- షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరనారి ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. పెత్తందారులకు, దోపిడీదారులకు ఎదురెల్లి చేసిన ఆమె పోరాటం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, విశ్వం, ఖదీర్, ముబారక్, లింగారెడ్డి గూడా అశోక్, మాణిక్యం, దేవగిరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి**

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వెంకట రాంరెడ్డి రెడ్డి అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఐలమ్మ విగ్రహానికి ఉద్యమకారులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ఎంతో కృషి చేసిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, దొడ్డి రవీందర్, రవికుమార్ గౌడ్, మేకల వెంకటేష్, రవి, రాఘవేందర్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రత ప్రజలందే బాధ్యత

**మేడ్చల్, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** పట్టణ పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని గుండ్లపచం పల్లి మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. స్వచ్ఛత హి సేవలో భాగ్యంగా శుక్రవారం గుండ్లపొచంపల్లి మున్సిపల్ పరిధిలోని నారాయణ చెరువు వద్ద ఏక్ దిన్, ఏక్ ఘంట, ఏక్ సాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చెరువు పరిసరాలలో పేరుకుపోయిన మట్టిని, చెత్తను శుభ్రం చేశారు. ఈ కార్యాక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, వార్డు అధికారులు, జూనియర్ అసిస్టెంట్లతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని కబ్జానుండి కాపాడాలని వినతి

## - సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతిపత్రం



**మేడ్చల్,సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ భూమిని కబ్జాఖోరుల నుండి కాపాడాలని మేడ్చల్ సీపీఎం కార్యదర్శి నరేష్ శుక్రవారం మేడ్చల్ ఆర్ డీ ఓ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ పట్టణంలో ఉన్న సర్వే నెంబర్ 145 లో 2.29గుంటల ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేసి అమాయకులకు అమ్మి డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వ స్థలాన్ని కాపాడటం కోసం సర్వే చేసి అక్కడ హద్దులను నిర్ణయించాలని తెలిపారు. గత ఎమ్మార్వో శైలజ ఈ స్థలాన్ని సర్వే చేసి బౌండరీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలమని 2 బోర్డులను ఏర్పాటు చేశారని, ఇప్పుడు ఒక బోర్డు మాత్రమే మిగిలి ఉన్నదన్నారు. వెంటనే ఇది ప్రభుత్వ స్థలమని చెప్పడం కోసం నోటీసు బోర్డులను ఏర్పాటు చెయాల్సిన అవసరం ఉందని వివరించారన్నారు. అలాగే ఈ స్థలాన్ని కొంతమంది చదును చేసుకొని 200, 300 గజాలలాగా అమ్ముతున్నారన్నారు. కబ్జా చేసినవారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారన్నారు. కబ్జాదారుల చెర నుండి ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా అవసరాల కోసం ఉపయోగించాల్సిందిగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ద్వారా కోరామన్నారు. సానుకూలంగా స్పందించిన ఆర్ డీ ఓ అప్పుడే ఎమ్మార్వో భూపాల్ కు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. సర్వే చేసి, సరిహద్దులను ఏర్పాటు చేయాలని ఎమ్మార్వోకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రభుత్వ స్థలాలు ఎవరు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వస్థలాలను ఎవరైనా కబ్జా చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని సీపీఎం నాయకులకు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మేడ్చల్ మండల నాయకులు కొమురయ్య, పూజ, రమేష్, నర్సింగ్ రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సేవలందిస్తున్న వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ

### పేద ప్రజల కోసం రూ. 10 కోట్ల రూపాయలతో సేవలందించాం
### 3000 కుటుంబాలను ఆదుకున్నాం.... నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తున్నాం
### ప్రజాసేవి లక్ష్యంగా బ్రాంచ్లను విస్తరిస్తున్నాం
### సొసైటీ చైర్మన్ కె. రామారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో స్థాపితమైన వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ, తమ మొదటి వార్షికోత్సవాన్ని జీడిమెట్లలో నిర్వహించింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కె. రామారావు, ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు, డైరెక్టర్లు, శ్రేయోభిలాషులు, డిపాజిట్ దారులు, రుణగ్రహీతలు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు మూడు శాఖల ద్వారా 10 కోట్ల రూపాయల సేవలు అందించామని, సుమారు 3,000 కుటుంబాలకు మద్దతు కల్పించామని తెలిపారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, రానున్న కాలంలో మరిన్ని జిల్లాల్లో బ్రాంచులు ఏర్పాటు చేసి సేవల విస్తరణ లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. లిమేనేజింగ్ డైరెక్టర్ వై. నాగేశ్వరరావు మాట్లాడుతూలి వ్యాపారులు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలు అందిస్తున్నామన్నారు. డిపాజిట్లు, లోన్లతో పాటు మెడికల్ క్యాంపులు, రుణగ్రహీతల కోసం ఇన్సూరెన్స్ పథకాలు ప్రారంభించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇండియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్. రామకృష్ణ, వి.వి. రమణ రావు, డా. శ్రీనివాస్, డా. ఉమా గౌరీ, డా. మల్లికార్జునరావు గార్లను సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. మహాదేవ్ సేవా ట్రస్ట్ కొంపల్లి ప్రతినిధులు హాజరై, నిర్వాహకులను సన్మానించారు.




# తెలంగాణ పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ

### - మాజీ తాజా సర్పంచ్ జాం రవి
### - మూడుచింతలపల్లి మండల కేంద్రం లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**శామీర్ పేట్,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)**నాటి తెలంగాణ లో రజాకార్లు, జమీందారులు చేస్తున్న అరాచకాలు ఆగడాలు చూసి సహించలేక వెట్టి చాకిరి నిర్మూలన కోసం, భూ పోరాటాలు నిర్వహించి దొరల గడీలు బద్దలు కొట్టి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యేక చరిత్ర కలిగిన చిట్యాల ఐలమ్మ తెలంగాణ మహిళల ఉద్యమస్ఫూర్తి అని మూడుచింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని వీరారెడ్డి విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ జాం రవి హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జాం రవి మాట్లాడుతూ నాటి నైజాం నవాబుకు, దొరలకు వ్యతిరేకంగా తొలి భూ పోరాటాలు నిర్వహించిన వీర వనిత చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళ చైతన్యం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగ రాజు, మాజీ వార్డ్ సభ్యులు వేణు గోపాల్ రావు,ర్యాకల రాజేంద్ర ప్రసాద్ గౌడ్, యాదగిరి,మాజీ కో అప్షన్ సభ్యులు నర్సిములు, ర్యాకల శ్రీకాంత్ గౌడ్, నాయకులు చెక్కల నర్సిములు, ఇరుమయ్య, శ్రీను, రజక సంఘము అధ్యక్షులు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బాల్ రాజ్, చిన్న, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మణిద్వీప మహాశక్తి పీఠంలో ధన మహాలక్ష్మీ దేవిగా అమ్మవారి దర్శనము




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** గాయత్రి నగర్ మీర్పేట్ పరిధిలో ఎస్ బి ఐ బ్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ దుర్గా మాత ఆలయములలో నవరాత్రులలో మూడవ రోజైన నేడు ఉదయమే అమ్మవార్లకు అభిషేకము అనంతరము ప్రత్యేక అలంకరణలో భక్తులకు శ్రీ నేను ధన మహాలక్ష్మి దేవిగా అలంకారములో దర్శనమిచ్చారు.వేద పండితుల ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారుభక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్ల దర్శనము చేసుకోవాలి అన్నారు.రేపు ఆరవ రోజు లలిత త్రిపుర సుందరి దేవిగా అలంకారముతొ దర్శనమివ్వనున్నారు అని అన్నారు

## ప్రమాదాలకు నిలయమైన రోడ్డుమీద కేబుల్ వైర్లు




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**గాజులరామారంలోని చెన్నకేశవరెడ్డి నగర్లో విద్యుత్ స్తంభాలపై కరెంట్ వైర్లు, కేబుల్ వైర్లు గుట్టల గుట్టలగా అల్లుకుపోయి ఉండటంతో తరచూ ట్రాన్స్ఫార్మర్లు పేలడం, ఇళ్లల్లో షార్ట్సర్క్యూట్లు జరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇటీవల విద్యుత్ అధికారులు కేబుల్ వైర్ల కట్టలను తొలగించినప్పటికీ, వాటిని రోడ్డుపై గందరగోళంగా పడేయడంతో మరింత సమస్యలు నెలకొన్నాయి. రోడ్డుపై విచ్చలవిడిగా పేరుకున్న వైర్లు పాదచారులు, వాహనదారులకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. ఈ వైర్లను సక్రమంగా తొలగించే బాధ్యతను విద్యుత్ శాఖ చేపట్టాలని, స్థానికులు కోరారు జి హెచ్ ఎం సి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వనస్థలిపురంలో ఆర్ఎస్ బ్రదర్స్ 15వ షోరూం ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** వనస్థలిపురం విజయవాడ జాతీయ రహదారి ప్రక్కన శుక్రవారం ఆర్ఎస్ బ్రదర్స్ 15వ షోరూం ను ప్రముఖ సినీ నటులు అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆర్ఎస్ బ్రదర్స్ వ్యవస్థాపకులు,చైర్మన్ పి. వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ రాజమౌళి,హెూల్ టైం డైరెక్టర్ టీ.ప్రసాదరావు లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాల మాట్లాడుతూ ఆర్ఎస్ బ్రదర్స్ పేరు వింటే చాలు సాంప్రదాయం విశ్వసనీయత సరికొత్త ఫ్యాషన్ లు గుర్తుకు వస్తాయి అన్నారు. ఈ సరికొత్త షోరూం కేవలం వస్త్రాలకే పరిమితం కాదని, పండుగలు మొదలుకొని వివాహాది శుభకార్యాల కలెక్షన్ వరకు కుటుంబంలోని అన్ని తరాల వారి అవసరాలకు అచ్చంగా సరిపోయి వైవిధ్య భరితమైన విశేషాలు షో రూమ్ లో అడుగడుగునా అలరిస్తాయన్నారు. అనంతరం షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ సాంప్రదాయాలను ఫ్యాషన్లను ప్రతిబింబించే విధంగా 15వ షోరూంను వనస్థలిపురంలో నెలకొల్పడం గర్వంగా ఉందన్నారు, ఫెస్టివల్ కలెక్షన్ మొదలుకొని వెడ్డింగ్ వేర్ వరకు వ-నస్థలిపురం వాసులు కోరుకునే ప్రతి అంశం ఇక్కడ అత్యంత ప్రత్యేక స్థాయిలో లభిస్తుందన్నారు. దసరా దీపావళి వివాహాది శుభకార్యాల సందర్భంగా తమ వద్ద చేసే షాపింగ్ పరిపూర్ణమైన ఆనందాన్ని శుభాన్ని అందిస్తుందన్నారు.

## డ్రగ్స్ గంజాయి రహిత సమాజం ప్రతి ఒక్కరి ధ్యేయం :ఎస్ఐ మధు

### - యువ చైతన్య యాత్ర వాల్ పోస్టర్లు విడుదల




**యాచారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** డ్రగ్స్, గంజాయి రహిత సమాజం ప్రతి ఒక్కరి ధ్యేయం కావాలని ఎస్సై మధు అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నేడు ఇబ్రహీంపట్నంలో ప్రారంభమయ్యే యువ చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను శుక్రవారం పీఎస్ లో ఎస్సై మధు.. డివైఎఫ్ఐ నాయకులతో కలసి విడుదల చేశారు. నేడు ఉదయం 9 గంటలకు యువ చైతన్య ప్రారంభమై యాచారం మండలం కేంద్రానికి మధ్యాహ్నం 2 గంటలకు చేరుకుంటుందని నాయకులు చెప్పారు. సమాజంలో యువత చెడు అలవాట్లకు, డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని అందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఐ అన్నారు. భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకుని నేటి యువత సమాజ అభివృద్ధి కోసం జరిగే కార్యక్రమాలకు యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎస్సై పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## "మన బతుకమ్మ" వీడియో సాంగ్ విడుదల




**సోమాజిగూడ, సెప్టెంబర్26(ప్రజాజ్యోతి) :** తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సమర్పణలో రూపొందిన మన బతుకమ్మ 2025 పూర్తి వీడియో సాంగ్ అధికారికంగా విడుదల చేసినట్లు ప్రతిధులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో రూపొందిన ఈ దృశ్య గీతం, తెలంగాణలో అత్యంత ప్రీతిపాత్రమైన పుష్పోత్సవమైన బతుకమ్మ ఉత్సవ వైభవాన్ని, ఆత్మను అద్భుతంగా ప్రతిబింబిస్తుందన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన పుష్పోత్సవాలలో ఒకటైన బతుకమ్మ మహోత్సవాన్ని ఈ వీడియో చక్కగా ఆవిష్కరించిందన్నారు. తెరపై పండుగ పుష్పాల ప్రేరణతో సాగే లయబద్ధమైన స్వరాలు, సమూహంగా ఉత్సాహంగా సంబరాలు జరుపుకుంటున్న మహిళల దృశ్యాలుతో ఈ గీతం బతుకమ్మ ఆత్మను ప్రతిబింబిస్తుందన్నారు. ప్రేక్షకులు దీనిని ఇప్పటికే "తెలంగాణ సంస్కృతికి అద్భుత ప్రదర్శన" అని అంటున్నారు అన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హర్షనీయం

### -కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్గని నరేందర్ గౌడ్



**చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్గని నరేందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ 42 శాతం రిజర్వేషన్ పెంపు నిర్ణయాన్ని స్వాగతించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పించడంతో అన్ని వర్గాలు హర్షిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి కి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛభారత్ మిషన్ తోడ్పడడం ప్రభుత్వ కార్యక్రమాలకు ఎస్బిఐ మద్దతు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** స్వచ్ఛతా హి సేవ 2025 ప్రచారంలో భాగంగా, ఎస్బిఐ హైదరాబాద్ సర్కిల్ ఈరోజు దాని స్థానిక ప్రధాన కార్యాలయంలో చుట్టుపక్కల ఏక్ దిన్ ఏక్ ఘంటా – ఏక్ సాత్" అనే థీమ్‌ను నొక్కి చెబుతూ శుభ్రతా కార్యకలాపాలను నిర్వహించింది. %ూను% 2025 (స్వచ్ఛతా లక్ష్య యూనిట్ల పరివం–్తన (%జుఖూ%), క్లీన్ పబ్లిక్ స్పేస్‌లు, సఫాయిమిత్ర సురక్ష శిబిరాలు, క్లీన్ గ్రీన్ ఫెస్టివిటీస్, అడ్వకసీ ఫర్ స్వచ్ఛత) కింద ఐదు స్తంభాలను రాష్ట్రంలోని లీడ్ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 17 సెప్టెంబర్ 2025 నుండి ప్రారంభమైన ప్రచార కాలంలో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు మరియు ఇతర సీనియర్ అధికారులతో కలిసి నాయకత్వం వహించారు. సుల్తాన్ బజార్ %ు% గుజరాతీ గల్లీలోని ఎల్ హెచ్ ఓ ప్రాంగణం %ు% రద్దీగా ఉండే వాణిజ్య ప్రాంతాల చుట్టూ నిర్వహించిన శుభ్రతా డ్రైవ్‌తో రోజు ప్రారంభమైంది, పరిశుభ్రమైన పరిశుభ్రమైన సమాజాన్ని సృష్టించడం పట్ల వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అధికారులు మరియు సిబ్బంది ఈ డ్రైవ్‌లో చురుకుగా పాల్గొన్నారు, ప్రజా ప్రదేశాలలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యకలాపం స్వచ్ఛత (పరిశుభ్రత) సందేశాన్ని ఆకర్షణీయంగా మరియు ప్రతిధ్వనించే విధంగా వ్యాప్తి చేసింది. రోజువారీ జీవితంలో పరిశుభ్రత మరియు పరిశుభ్రతను కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యత గురించి పాల్గొనేవారిలో అవగాహన కల్పించడం ఈ కార్యకలాపం యొక్క లక్ష్యం. ఈ సందర్భంగా సిజిఎం శ్రీ ఎస్. రాధాకృష్ణన్ మాట్లాడుతూ, పరిశుభ్రత అంటే కేవలం పరిశుభ్రత మాత్రమే కాదు – ఇది మన విలువలు, క్రమశిక్షణ మరియు నాయకత్వానికి ప్రతిబింబం అని అన్నారు. మా శాఖల వెలుపల ఉన్న ప్రాంగణాలు మా స్వంతం కాకపోవచ్చు, అవి శుభ్రంగా స్వాగతించేలా చూసుకోవడం మా బాధ్యత. సిబ్బంది మరియు కస్టమర్ల కోసం శుభ్రమైన మరుగుదొడ్లు, చక్కగా నిర్వహించబడిన సంకేతాలు మరియు చక్కనైన %ూవీ% గదులు బేరసారాలకు అర్హమైనవి. మనం పరిశుభ్రమైన వ్యవస్థలను మరియు పరిశుభ్రమైన పాలనను సమర్థించాలి. స్థాన నాయకులుగా, మన కార్యకలాపాల లోపల, వెలుపల మరియు లోపల ప్రతి రంగంలోనూ పరిశుభ్రతను నిర్ధారించడం ద్వారా నిజమైన నాయకత్వాన్ని అనుకరించాలి. మన రోజు ప్రారంభమయ్యే ముందు నిశ్శబ్దంగా పనిచేసే శుభ్రపరిచే సిబ్బంది అయిన కీర్తించబడని హీరోలను కూడా మనం గుర్తిద్దాం. వారి సహకారం గౌరవానికి అర్హమైనది కాదు, అదృశ్యానికి కాదు. ఇది ఒక రోజు వ్యవహారం కాదు. "పరిశుభ్రతను నిరంతర సంస్కృతిగా – గర్వం, బాధ్యత శ్రేష్ఠతగా మారుద్దాం. సఫాయిమిత్రులు సమాజానికి చేసిన కృషికి గుర్తింపుగా రాధాకృష్ణన్ వారి సేవలను అభినందించారు మరియు గుర్తించారు. పరిశుభ్రతను కాపాడుకోవడంలో బాధ్యత మరియు గర్వాన్ని కలిగించడం ఎస్ హెచ్ ఎస్ %ూను% లక్ష్యం, ఇది ఒక సారి చేసే ప్రయత్నంగా కాకుండా నిరంతర సాధనగా ఉంటుంది. అధికారులు, సిబ్బంది, శుభ్రపరిచే కార్మికులు మరియు భద్రతా గార్డులందరి భాగస్వామ్యం మరియు ఉత్సాహం ఈ చొరవను విజయవంతం చేశాయి. స్వచ్ఛ భారత్ మిషన్‌కు తోడ్పడటం ప్రభుత్వ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంలో ఎస్బిఐ నిబద్ధతను ఈ కార్యక్రమం హైలైట్ చేసింది.

# ఏళ్లుగా ఎస్సీలు సర్పంచ్ పదవికి నోచుకోలేదు

### - సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మడ్డి సురేష్

**యాచారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతున్నకుర్చిద్దలో ఎస్సీలు సర్పంచ్ పదవికి నోచుకోలేదని ఆ గ్రామ సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మడ్డి సురేష్ అన్నారు. మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం అన్నివర్గాలకు రిజర్వేషన్ ఫలాలు వర్తించాల్సి ఉండగా గ్రామంలో బీసీ, ఎస్టీ, మైనార్టీలకు ఒక్కొక్కసారి సర్పంచికి అవకాశం వచ్చిందని మిగతా సర్పంచుల కాలం మొత్తం ఓసీలకే అవకాశం లభించిందన్నారు. ఎస్సీలకు మాత్రం ఇప్పటివరకు సర్పంచ్ అవకాశం రాలేదన్నారు. దళితులకు సర్పంచ్ పదవికి రిజర్వేషన్ లు ఉండవా అని ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీలు అధిక సంఖ్యలో వున్నప్పటికీ వార్డు మెంబర్ల వరకు సరిపెట్టి సర్పంచ్ రిజర్వేషన్ రాకపోవడానికి ఆంతర్యం ఏమిటి.? ఇది ఎవరి కుట్ర, ఎవరు రిజర్వేషన్ అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. అధికారులకు గ్రామంలో ఎస్సీలు కనిపించడం లేదా అని వారి రిజర్వేషన్లు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు.



# ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

### - చేవెళ్లలో ఎస్ఎం ఫిజియోథెరపీ అండ్ రీహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):** ఫిజియోథెరపీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో డాక్టర్ వై. రవీందర్ గౌడ్ ఏర్పాటు చేసిన ఎస్ఎం ఫిజియోథెరపీ అండ్ రీహాబిలిటేషన్ సెంటర్ ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో అత్యాధునిక టెక్నాలజీతో ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ ప్రారంభించడం అభినందనీయమని, పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఫిజియోథెరపీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ వై. రవీందర్ గౌడ్ మాట్లాడుతూ... పక్షపాతం వల్ల మంచానికే పరిమితమైన వారికి ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సేవలు అందిస్తామని, చిన్న పిల్లలను ఎలా చూసుకుంటారో అలాగే తమ సెంటర్ కు రోగులను చూసుకుంటామన్నారు. ఫిజియోథెరపీ వల్ల వెన్నునొప్పి, మెడనొప్పి, మోకాలి నొప్పి, ఆర్థ్రైటిస్ వల్ల వచ్చే నొప్పి తగ్గుతుందన్నారు. ఎముకల శస్త్రచికిత్స తర్వాత కదలికలు రావడానికి ఫిజియోథెరపీ ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సెంటర్‌లోని ఏర్పాటు చేసిన పరికరాలు(మిషన్స్) ఏ విధంగా ఉపయోగపడుతాయో నిర్వాహకులు డాక్టర్ వై రవీందర్ గౌడ్ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బందారు ఆగిరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బందారు శైలజ ఆగిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ల సొసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, తిప్పని రాంరెడ్డి, పడాల ప్రభాకర్, ఎన్ను జంగారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్, నాయకులు విగ్నేష్ గౌడ్, సాయి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సాయుధ పోరాట నిప్పు కణిక చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 26: వికారాబాద్ జిల్లా**
చౌడాపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ వయూదా ఖాతుం ఆధ్వర్యంలో తెలంగాణ ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భూమి కోసం.. భుక్తి కోసం.. బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం జరిగింది సాయుధ పోరాటమైతే. అందులో తెలంగాణ నిప్పుకణికగా నిలిచింది చాకలి ఐలమ్మ. ఆడది అబల కాదు సబల అని నిరూపించి దాస్యవిమోచన కోసం భూస్వాములతో పోరాడి అమరురాలైంది. బహుజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జయంతిని నేడు రాష్ట్రమంతా జరుపుకోనుంది. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వయూదా ఖాతుం, ఎంపీడీఓ సోమలింగం, డీ. టీ సిమ్రిన్ షేఫాలి, జెగన్, గ్రామ కార్యదర్శి రాజీ రెడ్డి, మాలమహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్, గ్రామ పెద్దలు చాకలి యాదయ్య, బి. బాల్ రాజు, ఇమ్రాన్, సేవ్వ యాదయ్య, కే. బాల్ రాజ్, పాల చెన్నయ్య కార్యదర్శి బి. శ్రీనివాస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొరల గుండెల్లో బడబాగ్ని ఐలమ్మ

**- ఫాతేనాగర్ ధోబిఘట్ షోభానా కాలనీ కుకట్ పల్లి లో ఘనంగా ఐలమ్మ 130వ జయంతి,**
**- ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసినా ఫాతేనాగర్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ సలావ్ ద్దీన్,**



**ధారూర్ సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)**ఐలమ్మ 130 జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నాడు కూకట్పల్లి నియోజకవర్గంలోని దోబీ ఘాట్ షబానా కాలనీలో ఐలమ్మ విగ్రహానికి ఫాతేనాగర్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ సలావ్ ద్దీన్, పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ భూమినాది%ొ%పండించిన పంట నాది%ొ%తీసుకెళ్లడానికి దొరెవ్వడు%ొ%నా ప్రాణం పోయాకే ఈపంట, భూమి దక్కించుకోగలరు"అంటూ మాటల్ని తూటాలుగా మల్చి దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన వీరనారి చిట్యాల ఐలమ్మ. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మడమతిప్పని పోరాట యోధురాలు. ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తిలో పేద కుటుంబంలో ఐలమ్మ 1895 సెప్టెంబర్ 26న జన్మించింది. ఆమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. రజక కులవృత్తినే జీవనాధారంగా చేసుకుని బతికేది. 1940-44 కాలంలో విసునూర్ దేశ్ముఖ్, రజాకార్ల అరాచకాలు పెట్రేగిపోయాయి. అణచివేతకు గురవుతున్న కులాలవారు దొరా అని పిలువకపోతే అగ్రకులాల్లో ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాల్లో బయటకు వచ్చేది. తమను దొరా అని పిలువని స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు. ఇలాంటి దారుణ పరిస్థితులపై ఐలమ్మ ఎర్రజెండా పట్టి ఎదురు తిరిగింది. మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో నలభై ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుని అందులో నాలుగెకరాలు సాగుచేసింది. పాలకుర్తి పట్వారీ వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది. ఆ కాలంలోనే జీడి సోమనర్సయ్య నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది. ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలు. పాలకుర్తి పట్వారీ శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది. పాలకుర్తి పట్వారీ పప్పులుడకపోవడంతో ఐలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని విసునూర్ దేశ్ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు. దీంతో వారిపై మోపిన కేసులో అగ్ర నాయకులతో పాటు ఐలమ్మ కుటుంబాన్ని కూడా ఇరికించారుని అయినప్పటికీ న్యాయస్థానంలో తీర్పు దేశ్ముఖ్కు వ్యతిరేకంగా వచ్చింది. ఐలమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తే సంఘం పట్టు కోల్పోతుందని భావించిన దేశ్ముఖ్ పట్వారిని పిలిపించుకొని, ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని తన పేరున రాయించుకున్నాడు. భూమి తనదని, పండించిన ధాన్యం తనదేనని పంటను కోసుకురమ్మని వందమందిని దేశ్ముఖ్ పంపాడు. దీంతో గుండాలకు ఎదురు తిరిగిన ఆంధ్రమహాసభ కార్యకర్తలు వరిని కోసి, వరికట్టలు కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, చకిలం యాదగిరి లాంటి కమ్యూనిస్టు నాయకులు ధాన్యపు బస్తాలను భుజాలపై మోసారు. తీవ్ర ఆగ్రహం చెందిన దేశ్ముఖ్ తన మనుషులను పంపి ఐలమ్మ ఇంటిని కూడా తగులబెట్టించాడు. వారు ధనాన్ని, ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఐలమ్మ కూతురు సోమ నర్సమ్మపై లైంగికదాడికి పాల్పడ్డారు. దీంతో ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్వారీ ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ అయిలమ్మ కుటుంబం ఎరజ్రెండాను వీడలేదు. ఈ దొరగాడు ఇంతకంటే నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు'అని తనలో తాను ప్రశ్నించుకుంది. దొరోడు ఏం చేస్తాడ్రా'అని మొక్కవోని ధైర్యంతో రోకలిబండ చేతబూని గూండాలను తరిమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని, లాగే తొంభై ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. ఆ తర్వాత సాయుధ పోరాటం విజయవంతమై పది లక్షల ఎకరాల భూపంపకం కూడా జరిగింది. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10,1985న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం, స్మారక భవనాన్ని నిర్మించింది. ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి. ఆమె జీవితాన్ని, చరిత్రను ప్రతిఒక్కరూ అధ్యయనం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రజకా సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి, అశోక్, భాగయ్య, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షానికి నీరు పాఠశాలలో చేరి జలగుండం

**మోమిన్ పెట్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**
భారీవర్షానికిదుర్గంచెర్వు. పొంగిపొర్లుతున్న నీరు పాఠశాలలో వెళ్లడంతో పాఠశాలలో బురదమయంగా తయారయింది దసరా సెలవులు ఉన్న కారణంగా పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలుస్తుంది పాఠశాలలో నడుస్తున్న సమయంలో భారీ వర్షం కురిస్తే పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎంత ఇబ్బందికరంగా ఉంటుందో అధికారులు తెలుసుకొనే అవసరం ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు ఆరోపించారు గత సంవత్సరము ఇలాగే భారీ వర్షాలు కురిసి పాఠశాలలకు నీళ్లు వెలుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇదే గతి ఈ సంవత్సరం భారీ వర్షాలు కురవడంతో పాఠశాలలో నీరు చేరి జల జలగుండంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు అధికారుల నిర్లక్ష్యమే పాఠశాల విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తుందని వ్యక్తం చేశారు పాఠశాల ముందు ఉన్న గుడి వెనుక నుండి వరద నీరు వెళ్లే విధంగా అధికారులు చొరవ తీసుకొని పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరారు అధికారులు పట్టించుకోని పాఠశాలలకు నీరు చేరకుండా చూడాలని గ్రామస్తులు విన్నవించారు



# మొయినాబాద్ లో ఘనంగా చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు



**మొయినాబాద్: సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి )**మొయినాబాద్ మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి కార్యక్రమం మొయినాబాద్ రజక అభివృద్ధి సంస్థ మండల అధ్యక్షుడు చాకలి వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అమ్మ తెలంగాణ వీరవనిత.....నీ త్యాగం మరువలేనిదితెలంగాణ సాయుధ పోరాటంలో వీంచితంగా పోరాడినా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ నీ ఉద్యమ స్ఫూర్తి ఎందరికో ఆదర్శం రజాకార్లను ఎదిరించి నిజాం నిరంకుశ పాలకులతో పోరాటం చేసి విదేశీలను సైతం గడగడలాడించిన నీ ధైర్యానికి వందనం నీ ఆశయాలకు ఊపిరి పోస్తాంఓ వర్గం కోసం కాదు నీ పోరాటంతెలంగాణ ప్రజల కోసమే నీ ఆరాటం మీ ఆశయాలను మరవంనీ త్యాగం వృధా కానివ్వం ఈ కార్యక్రమంలో రజక అభివృద్ధి సంస్థ చేవెళ్ల నియోజకవర్గం యువ సేన అధ్యక్షులు అరవింద్ రజక, మొయినాబాద్ మండల వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల శ్రీనివాస్, లవని మల్లేష్, జనరల్ సెక్రెటరీ చాకలి విక్రమ్, మొయినాబాద్ విలేజ్ ప్రెసిడెంట్ పెండ్యాల నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ మందడి చంద్రారెడ్డి, చాకలి బిక్షపతి చాకలి నవీన్ చాకలి శ్రీనివాస్, చాకలి యాదయ్య, చాకలి రఘు, బ్యాగరీ రాజు, తదితరులు పాల్గొన్నారు..

# పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**దసరా పండుగ సందర్భంగా ఆలూరు గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆలూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ కసిరే వెంకటేష్, బిఆర్ఎస్ యువనేత తోట చంద్రశేఖర్ సొంత డబ్బులతో సిబ్బందికి దసరా కానుకగా దుస్తులు పంపిణీ చేశారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి గ్రామాని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. వారి సేవలు వెలకట్టలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సింహవాహన సేవ



**చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం స్థానిక శ్రీ బాలాజీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సింహవాహన సేవ వైభవంగా నిర్వహించారు. భక్తజనులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. స్వామివారి సింహవాహనంపై అలంకార దర్శనం అందరినీ ఆకట్టుకుంది. పుష్పాలతో అలంకరించిన వాహనంపై స్వామివారి విగ్రహం అందమైన ఆభరణాలతో సజ్జీకరించి, మంగళవాయిద్య నాదాలు మధ్య ఊరేగించారు. గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువతతో పాటు మహిళలు కూడా పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో సేవలో పాల్గొన్నారు. ఆలయ పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు దీపారాధన చేసి, హారతులు ఇచ్చి స్వామివారి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా భక్తులు ఉత్సవాల్లో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తూ కుటుంబ సౌఖ్యం, క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ పరిసర ప్రాంతమంతా భగవత్ నామ సంకీర్తనలతో మార్మోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ప్రజలు ఎవ్వరు కూడా వాగులు దాటొద్దు

### - ప్రవాహం వద్ద పోలీసుల నిఘా



**తాండూరు సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :–** ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలతో ప్రమాదం పొంచి ఉందని కరణ్ కోట్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ మాట్లాడుతూ తాండూరు మండలం పరిధిలోని ఐనెల్లి, సంగెమ్ కలాన్, తదితర ప్రాంతాల వద్ద నీటి ప్రవాహం ఉన్న వాగులలో నుండి ప్రజలు ఎవ్వరు కూడా దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ప్రస్తుతం పోలీసులు కూడా ప్రత్యేక నిఘా పెట్టారని చెప్పారు. రెండువైపులా కూడా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు సూచనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ధారూర్ ఎంపీడీవో గా షఫీ ఉల్లా ఖాన్,



**ధారూర్ సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి)**మండల అభివృద్ధి అధికారిగా మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్ ను నియమిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మండల అభివృద్ధి అధికారిగా కొనసాగుతున్న నర్సింలు ఇటీవలే అనారోగ్య కారణంతో సెలవు పై వెళ్లగా ఉన్నత అధికారులు మండల ఎంఎ ఓ షఫీ ఉల్లా ఖాన్ కు ఎంపీడీవో గా బాధ్యతలు అప్పగించారు. దీంతో శుక్రవారం నాడు ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు.

## నేడు ఏటీసీ సెంటర్ ప్రారంభం




**తాండూరు సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :–** తాండూరు నియోజకవర్గం లోని ఎంతోమంది నిందితులకు ఉపాధి కల్పించే ఎటిసి సెంటర్ ను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ఒక ప్రకటనలో తెలిపారు. నూతన అంగుళాలతో ఏర్పాటుచేసిన ఏటీసీ సెంటర్ ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) ద్వారా ఎంతో మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇట్టి శిక్షణ కాల పరిమితి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని చెప్పారు. ఏటీసీ సెంటర్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.

## డీఎస్పీగా ఓంకార్ యాదవ్ ఎంపిక,



**ధారూర్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)** మండలంలోని నాగసముందర్ గ్రామా నికి చెందిన మామిళ్ళ ఓంకార్ గ్రూప్–1లో సతాచాటి డీఎస్పీగాఎంపికయ్యారు. ఆయన తల్లిదండ్రులు శంకరప్ప,యశోద,(స్కూల్ అస్టెంట్ మ్యాథమేటిక్స్ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నా రు. న్యూఢిల్లీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సియస్సి పూర్తి చేసుకున్నారు. న్యూఢిల్లీలో ఒక సంవత్సరం పాటు ఉద్యోగం చేశారు. అనంతరం ఉద్యోగం వదిలేసి ఐఏఎస్ కోసం రెండు సంవ త్సరాలు ఎంతో కష్టపడి పోటీ పరీక్షలకు హాజరైన తొలి ప్రయత్నంలోనే డీఎస్పీగా ఎంపికయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐఏ ఎస్ లేదా ఐపీఎస్ తన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీగా ఎన్నికైన ఓంకార్ కు పాతెనగర్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ సలావుద్దీన్, గ్రామంలో ఉన్న వివిధ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# భారీ వర్షాలతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు

**-భారీ వర్షంరోడ్డు పైకి వరద నీరు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**- పొంగిపొర్లుతున్న నంది వాగు ప్రాజెక్ట్ ప్రయాణికుల రాకపోకలు బంద్**



**మోమిన్ పేట్ సెప్టెంబర్25 (ప్రజా జ్యోతి )** భారీ వర్షం కురవడంతో నంది వాగు ప్రాజెక్ట్ పొంగిపొర్లుతున్నందున వరద నీరు కాస్లబాద్ గ్రామానికి వేల్లె రోడ్డుపై వరద నీరు భారీగాపారడంతో ప్రయాణికులకు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులకు ఎదురవుతున్నావని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామానికి వచ్చిపోయే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రతినిత్యం మోమిన్ పెట్ సదాశివ పేట్ వికారాబాద్ వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందిలకు గురి అవుతున్నారని అన్నారు. గ్రామ ప్రజలు ప్రతినిత్యం నిత్యవసర వస్తువులకు మోమిన్ పేటకు రావాల్సి ఉండగా వాగు దాటితేనే అవతలి వైపు వెళ్ళడం జరుగుతుందని ఇలా వర్షాలు కురవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత సంవత్సరం శాసన సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాస్లాబాద్ వెళ్ళే రోడ్డుపై వంతెన ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చినా ఇంతవరకు వంతెన నిర్మాణం జరగడం లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అధికారుల నిర్లక్ష్యమే మా గ్రామానికి శాపంగా మారిందని అన్నారు

# వృద్ధుతంగా ప్రవహిస్తున్న జీవన్గి కాగ్న నది

**బషీరాబాద్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఉదృతంగా ప్రవహిస్తున్న జీవన్గి కాగ్న నది వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం బసవన్న పైన ఈ వర్షాకాలంలో ఈ విధంగా ప్రవహించడం రెండవసారిగా భారీగా కురిసిన వర్షం వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. నవాంద్గి కాగ్న నది ఉధృతంగా ప్రవహిస్తున్నది ఒడ్డున ఉన్న శివలింగాన్ని వరద నీరు తాకడం జరిగింది,

**భారీగా పంట నష్టం**

బషీరాబాద్ మండలంలో భారీ వర్షానికి పత్తి కంది మినుము పంట పాడైపోవడం జరిగింది. దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. చేతికొచ్చిన పంట పూర్తిగా దెబ్బతిని పోవడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పంట నష్టం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.







# గ్రామాలలో బతుకమ్మ సందడి లేదు, సంబురం లేదు,



**ధారూర్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పండుగగా గుర్తించిన బతుకమ్మ గత టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలు అధికారికంగా బతు కమ్మ సంబరాలు నిర్వహిస్తూ వచ్చింది. బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణలోని ఆడపడుచులకి బతుకమ్మ చీరలుకూడా అందించింది. అధికారంలో ఉన్న అన్ని రోజులు రాష్ట్ర పండుగా ప్రత్యేక గుర్తింపు ఇస్తూ, ప్రభుత్వ కార్యాలయాలు, మహిళాసంఘాలు అందరినీ సమన్వయం చేస్తూ గ్రామాలలో సందడిగా బతుకమ్మ సంబరాలు నిర్వహించిం ది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ కార్యాలయలలో కానీ మహిళా సంఘాలని, మహిళా ఉద్యోగులని ఎక్కడ కూడా వారిని గుర్తించి బతుకమ్మ సంబరాలు నిర్వహించడం లేదని గ్రామాలలోని ప్రజలు అంటున్నారు. తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించుకునే బతుకమ్మ సంబరాలు ప్రారంభమై ఐదు రోజులు గడుస్తున్న గ్రామాలలో మండలాలలో జిల్లాలో ప్రభుత్వ కార్యలయాలలో మండల కార్యలయాలలో కనీసం కాంగ్రెస్ పార్టీ పార్టీ కార్యలయలో కూడా బతుకమ్మ సందడి సంబరం కనిపించడం ప్రజలు అంటున్నారు. బతుకమ్మ పండుగ రాష్ట్ర పండుగపైనే నిర్లక్ష్యంగా వ్యవహారిచడం సరైనది కాదని విద్యావంతులు, మేధావులు యువకులు అంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు కూడా ఎంతో ఉల్లాసంతో సంతోషంతో బతుకమ్మ పండుగ జరుపుకునే వారమని ప్రజలు అంటున్నారు.